కాంగ్రెస్‌తో తస్మాత్ జాగ్రత్త

- మరోసారి మోసం చేయడానికి నాయకులొస్తుండ్రు..
- అధికారమే లక్ష్యంగా అమలుకాని హామీలతో వస్తున్నారు : బీఆర్ఎస్ నాయకులు
- జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

అప్పాయిపల్లి, తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, ఏప్రిల్ 23: నాలుగు నెలల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన నాయకులు, పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి దొంగహామీలతో వస్తున్న నాయకులతో తస్మాత్ జాగ్రత్త అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. మంగళవారం పట్టణ, పల్లెల్లో బీఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండలంలోని అప్పాయిపల్లి, గుంత, కిర్య, మాన్యతండాల్లో ప్రచారం చేపట్టిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో, పట్టణంలోని 32వ వార్డు కేడీఆర్ నగర్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ నాగన్న యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలతో బడుగు, బలహీన వర్గాలపై పెనుభారంగా మారుతుందన్నారు. వచ్చిన నాలుగు నెలల్లోనే రైతులకు చుక్కలు చూపిస్తుందని, రైతుబంధు, సాగునీరు, విద్యుత్ లేక పంటలు ఎండిపోయిన పరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల నుంచి ఒక్కటే పట్టుకొని వేలాడుతున్నాడని, మాటకు ముందు ఆత్మగౌరవం.. గుండెలో పెట్టుకుంటా.. లేకపోతే బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే పరమావధిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసే పరిస్థితి లేక నాలుగు నెలలుగా కాలయాపన చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి చేసిన అభివృద్ధి తప్పా మరొకటి ముందుకు సాగ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గంధం పరంజ్యోతి, గులాం ఖాదర్, ఇమ్రాన్, నీలస్వామి, ఎర్రశ్రీను, మాణిక్యం, రఘువర్ధన్‌రెడ్డి, విష్ణుయాదవ్, నర్సింహ, ఆశన్ననాయుడు, కురుమూర్తి, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, జోహెబ్, సత్యంసాగర్, తిరుపతయ్య, రమేశ్, రవి, వెంకటేశ్, ఆరిఫ్, శంకర్, ఇంతియాజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

పెబ్బేరు, ఏప్రిల్ 23: నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి పోటీచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని వనపర్తి నియోజవకర్గ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటిశ్రీధర్ కోరారు. మంగళవారం పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్, పెబ్బేరు మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, నాయకులు వేణుగోపాల్, వనంరాములు, పెద్దింటి వెంకటేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్ఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 23: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎంపీపీ కృష్ణానాయక్, జిల్లా సమన్వయకర్త కర్ర నందిమల్ల అశోక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అల్లమాయిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా ఉపాధి కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి గెలిచిన తర్వాత మోసం చేసిందని, ఆ పార్టీని నమ్మొద్దన్నారు. 10ఏండ్లుగా ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఐదు నెలలకే ప్రజలు ఆగమాగమయ్యారన్నారు. విద్యావంతుడు, మేధావి, ప్రభుత్వ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పార్లమెంట్‌కు పంపించాలని పేర్కొన్నారు. అనంతరం ఉపాధి కూలీలు గతంలో చేసిన తప్పు ఇప్పుడు చేయమని, మంచి చేసిన కేసీఆర్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, జెడ్పీటీసీ సామ్యానాయక్, మాజీ సర్పంచులు మన్నెంగౌడ్, బాలాంజనేయులుగౌడ్, చిన్న ఆంజనేయులుగౌడ్, సల్కలాపూర్ సర్పంచు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అల్లమాయిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి పట్టణంలోని 32వవార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెబ్బేరు మండలంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

రేవంత్‌ను చూసి కాంగ్రెస్‌కు ఓటెయ్యలేదు

- ఎంపీగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు అవసరం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, ఏప్రిల్ 23: రేవంత్‌రెడ్డిని చూసి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటెయ్యలేదని.. ప్రత్యేక పరిస్థితుల్లోనే వారు ఆ పార్టీని ఆదరించారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి పెబ్బేరులో నిర్వహించిన రోడ్‌షోలో బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు వివాదాస్పద పెబ్బేరు సంత స్థలం శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తే కొందరు తనపై బురద జల్లారని ఆరోపించారు. ఇప్పటి నాయకులకు దమ్ముంటే తిరిగి సంత స్థలాన్ని తీసుకురావాలని, ఆ విషయంలో తాను తప్పు చేసినట్లు రుజువు చేస్తే పెబ్బేరు చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తానని నిరంజన్‌రెడ్డి సవాల్ విసిరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. దేవుడు అందరి వాడని, బీజేపీ రాముడి పేరు చెప్పుకొని రాజకీయం చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీకి 400ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని, తద్వారా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బలపర్చడం చారిత్రక అవసరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రె స్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు, పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందనూలులో కౌంటింగ్ కేంద్రం పరిశీలన

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 : నాగర్‌కర్నూల్‌లోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులోని కౌంటింగ్ కేంద్రాలను వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, అదనపు కలెక్టర్లతో కలిసి నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి తఉదయ్‌కుమార్ మంగళవారం పరిశీలించా రు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల నుంచి వచ్చే పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు భద్ర పరిచేందుకు స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం, బారికేడింగ్, కౌంటింగ్‌కు వచ్చే సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన వాహనాలను నిలుపుటకు పార్కింగ్‌స్థలం, ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారి వెంట అదనపు కలెక్టర్లు, సంచిత్‌గంగ్వార్, నగేశ్, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

అత్యవసర సేవల నెంబర్లపై అవగాహన ఉండాలి

- ఎస్పీ రితిరాజ్

ధరూరు, ఏప్రిల్ 23: పోలీసు శాఖలోని అత్యవసర సేవల నెంబర్లపై ప్రజలకు అవగాహన ఉండాలని ఎస్పీ రితిరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజల చెంతకు పోలీసు శాఖ సేవలు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. డయల్ 100, 1930, సైబర్ సెక్యూరిటీస్, రోడ్డు, మహిళల భద్రత, బాలల హక్కులు, రైతుల ఆర్థిక లావాదేవీల్లో మోసాలను అరికట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అగ్నివీర్‌కు ఎంపికైన సునీత, పీహెచ్‌డీ పొందిన సుధారాణిని సన్మానించారు. కార్యక్రమంలో సీఐ భీంకుమార్, కానిస్టేబుళ్లు, సిబ్బంది, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలంపూర్‌కు తరలిన గులాబీ దండు

కేటీఆర్ సభకు తరలివెళ్తున్న గులాబీ దండు

అయిజ, ఏప్రిల్ 23 : అలంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి అయిజ పట్టణ, మండల బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, గద్వాల ఎమ్మె ల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి, మాజీ మం త్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొన్న స మావేశానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆదేశాల మేరకు మండలంలోని గులాబీ దండు వాహనాల్లో భారీ ఎత్తున తరలివెళ్లారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మండలంలోని ఎం పీపీ, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వడ్డేపల్లి, ఏప్రిల్ 23 : మండలంలోని కొంకల గ్రామంలో మంగళవారం సహకార సొసైటీ వద్ద జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. క్వింటాకు రూ. 3,180 ప్రకారం ఎకరానికి 8 క్వింటాళ్ల 85 కేజీలు మాత్రమే కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవో విమల, సొసైటీ సిబ్బంది మద్దిలేటి, రవికుమార్, రాంబాబు , రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో మేలు

పాన్‌గల్, ఏప్రిల్ 23: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు చేకూరుతుందని ఐకేపీ ఏపీఎం సక్రూనాయక్, సీసీ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యాన్ని ప్రైవేట్ వడ్డీ వ్యాపారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సీసీలు నాగరాజు, స్వామి, ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రూ.4.5లక్షల నగదు పట్టివేత

కొత్తకోట, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికల్లో నగదు, మద్యాన్ని తరలించరాదని అధికారులు చెబుతున్నప్పటికీ కొందరు యథేచ్ఛగా నగదును తరలిస్తున్నారు. మంగళవారం 11గంటల సమయంలో మద్దెమోని రాములు తన స్కూటిలో రూ. 4.5లక్షల నగదును తరలిస్తుండగా ఎస్సై మంజునాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. నగదు లభ్యం కావడంతో నగదుతోపాటు స్కూటీని సీజ్ చేశారు.

వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

ఉండవెల్లి, ఏప్రిల్ 23 : మండలంలోని పుల్లూరు చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో నగదు పట్టుకొని సీజ్ చేసిన ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా మంత్రాలయానికి చెందిన కృష్ణచైతన్య రూ.65వేలు, ఆదోని నిజాముద్దీన్ కాలనీకి చెందిన మహ్మద్ మతిన్ వద్ద రూ.1.30లక్షలు, వెంకటేశ్వర్లు వద్ద రూ.1.09లక్షలు, ఖాజాపాషా వద్ద రూ.68,500 నగదు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

అగ్నికి ఆహుతైన 200 ఈతచెట్లు

వడ్డేపల్లి, ఏప్రిల్ 23: మండలంలోని జక్కిరెడ్డిపల్లె గ్రామంలోని రెండువందల ఈతచెట్లు మంగళవారం అగ్నికి ఆహుతయ్యాయని గీత కార్మికులు గోవర్ధన్ గౌడ్, తిమ్మప్పగౌడ్ తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ముళ్ల కంపకు నిప్పు పెట్టగా అది ఈతచెట్లకు వ్యాపించి చెట్లు కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా పెంచుకున్న చెట్లు కాలిపోవడంతో ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, పోలీసులు విచారణ చేపట్టాలని గీత కార్మికులు కోరుతున్నారు.

నిరుద్యోగులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

వనపర్తి, ఏప్రిల్ 23: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రకటిస్తామన్న హామీని బుట్టలో వేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దగూడెంలో బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించిది. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, టీఎస్‌పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ విడుదల, డిగ్రీ చదివిన ప్రతి విద్యార్థికి నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి, 18ఏండ్లు నిండిన యువతులకు స్కూటీల హామీలు ఏమయ్యావని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవేందర్, శ్రీనివాసులు, వెంకటేశ్‌నాయక్, పెంటయ్య, శ్రీహరి, రాములు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

ఉండవెల్లి, ఏప్రిల్ 23 : మండలకేంద్రంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను డీఆర్డీవో నర్సింగరావు, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జబ్బార్, సీపీఎం నాయకులు రేపల్లె దేవదాస్, సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 23 : హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో 2024-25 విద్యా సంవత్సరానికి మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. డీసీఈ, డీఈఈఈ, డీసీఎంఈ, డీఈసీఈ తదితర కోర్సుల్లో మొత్తం 60 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. దరఖాస్తుకు సంబంధించిన వివరాలను జతపరిచి మే 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినులకు మూడేండ్లపాటు ఉచిత విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

గోపాల్‌పేట, ఏప్రిల్ 23: రేవల్లి మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి 8 మంది గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు గోపాల్, శేఖర్‌రావు, వెంకటమ్మ అభినందించారు.

ఘనంగా ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 23: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విలియం షేక్స్‌పియర్ ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయిత అని అతని పుట్టిన, చనిపోయిన రోజునే ఆంగ్ల భాష దినోత్సవం జరుపుకొంటారన్నారు. ఆంగ్ల విభాగాధిపతి ధాంసింగ్ మాట్లాడుతూ.. ఆంగ్ల భాష కమ్యునికేషన్ భాష అని మనం మన యొక్క మాతృభాషను ఎలా మాట్లాడుతామో అలానే ఆంగ్లభాష నిత్యం సాధనతోనే కమ్యునికేషన్ ప్రొఫెషియన్సీ వస్తుందని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మద్దిలేటి, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దొంగల అరెస్టు

- రూ.5లక్షల సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటేశ్వరరావు

పెబ్బేరు, ఏప్రిల్ 23 : ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడల్లోని గొలుసులను దొంగిలిస్తున్న ముఠాను పెబ్బేరు పోలీసులు పట్టుకొని.. వారి నుంచి రూ.5లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలను వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో సమావేశమై వెల్లడించారు. ఇటీవల పెబ్బేరు మండలం జనుంపల్లిలో ఒంటరిగా ఉన్న రంగమ్మ మెడలోని బంగారు గొలుసును తస్కరించిన ఘటనతోపాటు నిందితులకు మరో ఆరు కేసుల్లో ప్రమేయ ముందన్నారు. గుమ్మడం, గోపాల్‌పేట మండల చాకల్‌పల్లి, కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి, పాన్‌గల్, కొత్తకోట మండలం నాటవెల్లి, వనపర్తిలో వీరు గొలుసు దొంగతనాలకు పాల్పడినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. చిన్నం బావి మండలం పెద్దదగడకు చెందిన ఉడుతల కృష్ణమూర్తి, కొత్తకోటకు చెందిన గుడిసె ఆదర్శ్, వనపర్తి మండలం అచ్యుతాపురానికి చెందిన అక్కల శ్రావణి, వనపర్తి గాంధీ నగర్‌కు చెందిన డప్పు నాగమణిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసుల్లో ప్రధాన నిందితుడైన మొండి గాంధీతోపాటు అంజి, చిన్న ఎల్లన్న, అభి పరారీలో ఉన్నారన్నారు. ప్రస్తుతం నాలుగు కేసులతో సంబంధమున్న నిందితులను అరెస్టు చేసి.. వారి వద్ద నుంచి 7 తులాల బంగారు గొలుసులు, ఒక బైక్, నాలుగు మొబైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగల ముఠాను ఎంతో చాకచక్యంగా పట్టుకున్న పెబ్బేరు పోలీసులను డీఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు

అసంక్రమిత వ్యాధులపై అవగాహన

వనపర్తి, ఏప్రిల్ 23: జిల్లాలోని వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అసంక్రమిత వ్యాధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో స్టేట్ ఎన్సీడీ కన్సల్టెంట్ శ్రీవళీతో కలిసి డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో స్క్రీనింగ్ ట్రీట్ మెంట్, ఫాలో ఆఫ్ గురించి వైద్యాధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లాలో ఈనెల చివరి వరకు అసంక్రమిక వ్యాధుల ఉన్నవారి గుర్తించి వివరాలను ఆబా కార్డులను ఎన్సీడీ పోర్టల్‌లో ఆప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం అధికారి రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిగ్రస్తుల అనుమానిత సర్వే

పాన్‌గల్, ఏప్రిల్ 23: మండలంలోని వెంగళాయిపల్లి, జమ్మాపూర్‌లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య ఆధ్వర్యంలో మంగళవారం క్షయవ్యాధిగ్రస్తుల అనుమానిత సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది రోజులకు మించి దగ్గు, రాత్రివేళల్లో చెమటలు పట్టడం, స్వల్ప కాలంలో బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీపంలోని దవఖానకు వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా బలవర్ధకమైన మందులు తీసుకోవడానికి ప్రభుత్వం నిక్షయ్ పోషణ్‌యోజన పథకం ద్వారా మందులు వాడినన్ని రోజులు ప్రభుత్వం నెలకు రూ.500 ప్రకారంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంచందర్, సతీశ్, మదన్‌గోపాల్, రమాదేవి, శైలజ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 23: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని పదోపటాలం ఆర్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఎర్రవల్లి చౌరస్తా పదోపటాలంలోని సాయుధ చైతన్య స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెస్టివల్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. అదే విధంగా చిన్నారులు ఏర్పాటు చేసిన స్టడీ టీఎల్ఎం మోడళ్లు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్ఎం షాషావలీ, స్కూల్ ఇన్‌చార్జి ఆంజనేయులు పటాలం సిబ్బంది పాల్గొన్నారు.

పైవేట్ క్లినిక్‌ను సీజ్

అయిజ రూరల్ ,ఏప్రిల్ 23: మండలంలోని వెంకటాపురంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గౌస్ భాషా ప్రైవేట్ క్లినిక్‌ను మంగళవారం డీఎంహెచ్‌వో శశికళ తనిఖీ చేశారు. సంతానం లేని వారికి సంతానం కలగడానికి చికిత్సలు చేయడం, ఆయుర్వేద,అలోపతి మందులు ఇవ్వడం సుఖవ్యాధులకు చికిత్సలు నిర్వహించడం గుర్తించి క్లినిక్‌ను సీజ్ చేశారు. కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిణీ స్రవంతి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి

మదనాపురం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హనుమాన్ జయంతి వేడుకలను వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లోని ఆయా గ్రామాల్లో మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే ఆకుపూజ, అభిషేకం నిర్వహించారు. అనంతరం పల్లకీసేవలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేశారు. సాయంత్ర వేళల్లో యువకులు హనుమాన్ చిత్రపటాలతో శోభాయాత్రలు నిర్వహించారు. కొత్తకోట మండలంలోని కనిమెట్ట కృష్ణబాలబ్రహ్మేంద్ర ఆశ్రమంలో నిర్వహించిన వేడుకల్లో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

– నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 23

26న జెడ్పీ సర్వసభ్య సమావేశం

వనపర్తి, ఏప్రిల్ 23: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 26వ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జెడ్ప